# మారనున్న మెట్రో టైమింగ్స్

-రేపటి నుండి ప్రతి రోజూ ఉదయం 6గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మెట్రో సర్వీసులు



**హైదరాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త :** మెట్రో ప్రయాణికులకు బిగ్ అలర్ట్. మెట్రో ట్రైన్ టైమింగ్స్ మరోసారి మారుతున్నాయి.మెట్రో రైలు సంస్థ ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో రైళ్ల సేవా సమయాలను సవరించింది.ఈనెల 3వ తేదీ నుంచి కొత్త టైమింగ్స్ అమలులోకి వస్తున్నట్లు మెట్రో యాజమాన్యం ప్రకటించింది. అన్ని టెర్మినల్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి ట్రైన్ ప్రారంభం అవుతుందని.. అదే విధంగా రాత్రి 11 గంటలకు చివరి ట్రైన్ ఉం టుందని ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు వర్కింగ్ డేస్ అయిన సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉద యం 6:00 గంటల నుంచి రాత్రి 11:45 గంటల వరకు మొదటి చివరి ట్రైన్ నడిచేది. శనివారం ఉదయం 6 గంట నుంచి రాత్రి 11:00 గంటలకు చివరి ట్రైన్ ఉండేది. ఇక ఆదివారం మొదటి ట్రైన్ 7:00 గంటలకు, చివరి ట్రైన్ 11 గంటలకు ప్రారంభం అయ్యేవి.ఇక నుంచి వర్కింగ్ డేస్‌తో పాటు వీకెండ్‌లో కూ డా సేమ్ టైమింగ్స్ ఉండనున్నాయి.అంటే సోమవారం నుంచి ఆదివారం వరకు.. మొదటి ట్రైన్ ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైతే.. చివరి ట్రైన్ 11:00 గంటలకు అన్ని టెర్మినల్స్ నుంచి ప్రారంభమవుతుం ది.సోమవారం నుంచి కొత్త టైమింగ్స్ అమలులోకి రానున్నాయి. ఈ విషయాన్ని మెట్రో ప్రయాణికులు గమనించాలని సూచించారు. ప్రయాణికులు తమ ప్రయాణానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు.



హైదరాబాద్ వార్త

# బూత్ ..నా భవిష్యత్.!

-కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల వ్యూహాలు
-బూత్‌లవారీగా ఇంచార్జ్‌లు..వారితోనే సమాచార సేకరణ
-తమకు అనుకూలంగా లేని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
-వ్యతిరేక ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు సంప్రదింపులు
-ఓటింగ్ నాటికి తమవైపు తిప్పుకునేలా ప్రయత్నాలు



**హైదరాబాద్, నవంబర్ 1 ,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు సమీపిస్తుండటంతో నాయకులు వ్యూహాలకు పదును పెడుతున్నారు. విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అందివచ్చిన ఏచిన్న అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఓటర్లను ఆకర్షించేందుకు పలవురు అభ్యర్థులు అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికల పర్వంలో నాయకగణమంతా నాబూత్ నా భవిష్యత్తుగా వ్యవహరిస్తున్నారు. పోటాపోటీగా సాగుతున్న ఈసమరంలో విజయం సాధించేందుకు బూత్‌లపై దృష్టిలో పెట్టారు. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు పోలింగ్ కే ంద్రాల వారీగా వ్యూహాలు రచిస్తున్నారు. ఒక్కోబూత్‌లో 300లకుపైగా ఓటర్లు ఉన్నారు. ఈనేపథ్యంలో పోల్ మేనేజ్‌మెంట్ సవ్యంగా చక్కదిద్దుకునేందుకు అభ్యర్థులంతా బూత్‌లనే లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు తమకు నమ్మకమైన వారితో కొన్ని బృందాలను ఏర్పాటు చేశారు. ఆబృందాలు ఇప్పటివరకు ఏఏబూత్‌లలో ఎంతమంది ఉన్నారు. వారి వివరాలు ఏంటి? ఎన్ని కుటుంబాలు ఉన్నాయి? అనే అంశాల ఆధారంగా సమాచారాన్ని సేకరించారు. ప్రతి రోజు ఆకే ంద్ర పరిధిలోని ప్రతి 90మందికి ఒక్కరినీ కేటాయించి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అలాగే అదే స్థాయిలో జనాన్ని ఓటు బలంగా మార్చుకునేందుకు కుస్తీ పడుతున్నారు. అందుకు రకరకాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. పార్టీల ఆధారంగా ఎక్కడ బూత్‌లో ఎన్ని గుర్తులున్నాయి. మిగతా ఓటర్లను ఎలా తిప్పుకోవాలనే అంశాలతో ప్రలోభాలకు తెరతీస్తున్నారు. ఎన్నికల బూత్‌ల ఆధారంగా పడే ఓట్ల ఆవకాశాలను బట్టివిజయాన్ని అంచనా వేసుకుంటున్నారు. దీంతో ఎమ్మెల్యేగా వారి భవిష్యత్తుకు బూత్‌లే ప్రమాణికంగా పంపకాల పర్వానికి సమాయత్తమవుతున్నారు.

**అక్కడక్కడ సర్దుబాట్లు ..**

ప్రచారానికి మరో వారం రోజులు మిగిలిఉంది. అసలు కథ పోలింగ్‌కు రెండు రోజుల ముందు ప్రారంభమవుతుంది. ఈకథను సుఖాంతం మార్చుకునేందుకు కొంత మంది అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్నారు. బూత్‌లవారిగా పోల్‌మేనేజ్‌మెంట్‌ను సరిచేసుకోవడంలో మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పుడంతా ప్రలోభాల పర్వమే కీలక పాత్రగా మారే పరిణామాలు నియోజకవర్గంలో,ప్రతి కాలనీ,బస్తీల్లో చోటు చేసుకుంటున్నాయి. దీంతో గెలుపురేసులో ఉన్న వారంతా ఆసమస్యను చక్కదిద్దుకోవడానికి ఎత్తులు వేయడంలో నిమగ్నమవుతున్నారు. ఓటర్ల నాడిని పట్టుకోవడానికి పాకులాడుతున్నారు. ఇంకొందరు నాయకులు అంతా సిద్ధం చేసుకున్నామనే ధీమాతో వ్యవహరిస్తున్నారు. ప్రచార పర్వంలో కొందరు వుంటే..పంపకాల రెక్కీలో మరికొందరు నాయకులు తమ అనుచరగణాన్ని పురమాఇస్తున్నారు. ఓటరు వద్ద నేరుగా డబ్బులు చేర్చేందుకు సర్వసిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు బూత్‌లవారిగా ఇవ్వాల్సిన నజరానాలను లెక్కలు కట్టి ఆయా వార్డుల్లో ఉన్నసానుభూతిపరులు, ఎవరికీ అనుమానం రాని వ్యక్తులవద్ద ఇప్పటికే దాచిఉంచినట్లు ప్రచారం జరుగుతుంది.

# సనాతన ధర్మ జ్యోతిని వెలిగించిన శృంగేరి జగద్గురు విదుశేఖర భారతీస్వామి

## ఘనంగా ప్రారంభమైన కోటి దీపోత్సవం



కోటి దీపోత్సవంలో దీప ప్రజ్వలన చేస్తున్న స్వామి విదుశేఖరభారతి

**ముషీరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త:** సనాతన ధర్మ జ్యోతిని వెలిగించిన మహనీయుడు జగద్గురు ఆదిశంకరాచార్యుల వారని, ఆయన వెలిగించిన ధర్మ జ్యోతి నేటికీ వెలుగును పంచుతూనే ఉందని శృంగేరి జగద్గురు విదుశేఖర భారతీ స్వామి అన్నారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో భక్తి టీవీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం ఘనంగా ప్రారంభమయింది. ముందుగా డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రిచే ప్రవచనం, అనంతరం కాశీ స్పటిక లింగానికి 108 శంఖాభిషేకంతో పాటు భక్తులచే కోటి మల్లెల అర్చన జరిగింది. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటిరోజు ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరై విదుశేఖర భారతీ స్వామి భక్తులనుద్దేసించి ప్రసంగించారు. దీప ప్రజ్వలన బాహ్య అంధకారాన్ని ఏ విధంగా పోగొడుతుందో, అదే విధంగా మన హృదయంలో వెలిగించే ఆత్మజ్యోతి మన అజ్ఞానాన్ని దూరం చేస్తుందని అన్నారు. ఆదిశంకరాచార్యుల వారు వెలిగించిన సనాతన ధర్మజ్యోతిని ఆర్పివేయాలని ఎందరో ప్రయత్నించినప్పటికీ, వారి ప్రయత్నాలు విఫలమయ్యాయని, సనాతన ధర్మజ్యోతి వెలుగు ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ప్రతి వ్యక్తి కూడా సనాతన ధర్మజ్యోతి వెలుగులో జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాసోజు సురేందర్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందాలు పాల్గొన్నారు.

# నకిలీ పోలీసుల అరెస్ట్

-దొంగిలించిన 111 సెల్‌ఫోన్లను స్వాధీనం
- బాధితులకు అప్పగించిన డిసిపి రష్మి పెరుమాల్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి సాధన రష్మి పెరుమాల్

**కంటోన్మెంట్,నవంబర్ 1 ప్రభాతవార్త:** పోలీసులమని చెలామని అవుతూ వాహన దారులను అడ్డుకొని డబ్బులను వసూల్ చేస్తున్న ఓ వ్యక్తిని బోయిన్‌పల్లి పోలీస్‌లు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిసిపి సాధన రష్మి మాట్లాడుతూ బోయిన్‌పల్లి, మేడ్చెల్ వెళ్లే జాతీయ రహదారిలో పోలీసుల మని చెప్పి వాహన దారులను తనిఖీ చేస్తూ వారి నుంచి డబ్బులు వసూల్ చేసినట్లు అమె తెలిపారు. అదే విధంగా అల్వాల్‌కు చెందిన రంజాన్ మాలిక్ అనే వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని వాహనంపై వస్తుండగా అతన్ని ఆపి ఆ వాహనంపై తరుచుగా ఛలాన్లు ఉన్నాయని, అందుకు 2 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో మాలిక్ 400 రూపాయలు చెల్లించాడు. పోలీస్ యూనిఫారం లేకుండా సివిల్‌లో ఉన్న వ్యక్తి డబ్బులు వసూల్ చేయడం ఏమిటని అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించాడు. ఈ ఘటనపై బోయిన్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా ఫిరోజ్ గూడకు చెందిన మసూద్ ఖాన్‌గా గుర్తించి అరెస్టు చేశారు. ఇలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిపి విజ్ఞప్తి చేశారు. నకిలీ పోలీసులు అని అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు కానీ, 100కు డబుల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఇంట్లో చోరీ జరగకముందే జరిగిందని పోలీసులను తప్పుదోవ పట్టించిన ఓ వ్యక్తి ..**

బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న వ్యక్తి ఓ వ్యక్తి తన ఇంట్లో దొంగతనం జరిగిందని, ఇంట్లో నదుతో పాటు బంగారు అభరణాలు కూడా ఎత్తుకెళ్ళారని పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చాడు. ఇంట్లో చోరీ జరగకముందే పోలీసులను తప్పుదోవ పట్టించిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.

**111 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించిన డిసిపి . . .**

సికింద్రాబాద్ ఉత్తర మండలం పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో 111 సెల్‌ఫోన్లను దొంగిలించారు. బాధితులు ఆయా పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేయగా సిఐఅర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్లను గుర్తించి శనివారం డిసిపి సాధన రష్మి పెరుమాల్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. సెల్‌ఫోన్ దొంగతనాలు తరుచుగా పెరిగిన నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సిఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్లను గుర్తించే వెసులు బాటు ఉన్నట్లు ఆమె తెలిపారు. సెల్‌ఫోన్లలో అత్యంత కీలకమైన సమాచారం సంక్షిప్తమై ఉంటున్న తరుణంలో ప్రతి ఒక్కరు తమ సెల్‌ఫోన్లను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లను దొంగిలిస్తే అందోళన చెందకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో సెల్‌ఫోన్ కనిపెట్టవచ్చున్నారు. అయితే సెల్‌ఫోన్ దారులకు పోర్టల్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.

# సమాజ హితం కోసం బ్రాహ్మణులు కృషి


-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



నృత్యంలో ప్రతిభకనబర్చిన అమ్మాయిలకు జ్ఞాపికలను అందజేస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**నాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త :** సమాజ హితం కోసం బ్రాహ్మణులు కృషి చేస్తుంటారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం మల్లాపూర్ విఎన్ఆర్ గార్డెన్‌లో కార్తీక వనసమారాదన కార్యక్రమం సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మునిపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బ్రాహ్మణులు సమాజం బాగుకోసం పనిచేస్తుంటారు కాని ఐక్యతలేక పోవడం వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. స్వయం ఉపాది పథకాలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే వి హబ్ ద్వార ఉపాది అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సంక్షేమం, ఐక్యతను పెంచేందుకు ఉపయోగపడుతాయని నిర్వాహకులను అభినందించారు. అనంతరం మాజీ ఎంపీ. వేణుగోపాల చారి మాట్లాడుతూ టీఆర్ఎస్ హాయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది రేషన్ కార్డులను అందజేసిందన్నారు. పేద బ్రాహ్మణుల కోసం శ్రీధర్ బాబు ఓవర్‌సీస్ స్కాలర్ షిప్‌లను వచ్చేలా చూశారని పేర్కొన్నారు. ఇంకా పేద వారి కోసం ఎన్నో కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా 2000 మంది మహిళలు సహస్ర సుహాసిని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు ప్రత్యేక అతిథులుగా హాజరై మాట్లాడుతూ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రాము, గౌరవ అధ్యక్షులు వెన్నంపల్లి జగన్ మోహన్ శర్మ, డా.శులఫణి,కల్పవల్లి,బీజేపీ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, గాయకులు కొందకండ్ల రాధా కృష్ణ శర్మ, కో.వై. ధీరజ్ కుమార్, కెవిఆర్‌వి.భాస్కర మూర్తి, ఎన్.రఘునందన్, బానగిరి నాగరాజు,పాండ్ రంగి రామకృష్ణ, పి.కల్పవల్లి, విజయలక్ష్మి,వెంకట సుబ్రమణ్యం,లక్ష్మన్‌రావు,గురునాధరావు,సీఆర్.ప్రభుతో పాల్గొన్నారు.

## మానవత్వానికి మేలుకొలుపు కృష్ణశాస్త్రి రచనలు : వోలేటి పార్వతీశం




ఏనుగు నరసింహా రెడ్డికి దేవులపల్లి-వంశీ జాతీయ సాహితీ పురస్కారాన్ని ప్రధానం చేస్తున్న వోలేటి పార్వతీశం, వంశీ రామరాజు, తెన్నేటి సుధాదేవి తదితరులు

**చిక్కడపల్లి, నవంబరు 1 ప్రభాతవార్త:** మానవత్వానికి మేలుకొలుపు దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్యం అని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు.శనివారం వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో భావకవిత పితామ హుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి 128వ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా సంస్కృతిక డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డికి దేవులపల్లి వంశీ జాతీయ సాహితీ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో కళా లలిత కళా వేదికలో నిర్వాహక సంస్థ అధినేత కళా బ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా వోలేటి పార్వతీశం మాట్లాడుతూ తెలుగు కవిత్వలోకాన కృష్ణశాస్త్రి ప్రముఖ అధ్యాయమని, తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం అని అన్నారు. వరంగల్‌లో ప్రతి ఏటా తెలుగులో ఉత్తమ విద్యార్థికి కృష్ణశాస్త్రి పేరిట వంశీ స్వర్ణపతకం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డి మాట్లాడుతూ భావ కవిత్వ సార్వభౌముడు కృష్ణశాస్త్రి అని, సులువైన పదాలతో గాఢమైన భావాన్ని చెప్పగల నేర్పుకలవారన్నారు. ఈ సందర్భంగా కృష్ణ పాటకు పట్టాభిషేకం కార్యక్రమం అంతర్జాతీయ గాయకుడు వై ఎస్ రామకృష్ణ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమంలో వంశీ సంస్థల మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొనగా కార్యమానికి వ్యాఖ్యాతగా సుధామయి వ్యవహరించారు.

# మియాపూర్, రాయదుర్గంలో హైడ్రా కూల్చివేత్తలు

-ప్రభుత్వ స్థలాలను కాపాడిన హైడ్రాకు ప్రజల అభినందనలు




మియాపూర్ ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

**గచ్చిబౌలి, నవంబర్ 1, ప్రభాతవార్త;** ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా చేపట్టిన నిర్మాణంపై హైడ్రా అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మియాపూర్, రాయదుర్గం, దర్గా షావలిలో కబ్జాలకు గురవుతున్న రెండు విలువైన స్థలాలను కాపాడారు హైడ్రా అధికారులు. దర్గా షావలిలో కోట్లాది రూపాయల విలువైన స్థలం కబ్జాలకు గురవుతుందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం ఉదయం దర్గా షావలి సర్వే నెంబర్ 15 ఓల్డ్ సర్వే నెంబర్ (28)లోని ఎకరం స్థలంలోని కబ్జాలను తొలగించారు. అలాగే ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేశారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన హైడ్రాను స్థానికులు అభినందించారు. అమీన్‌పూర్ సర్వే నెంబర్ 337, 338లుగా పేర్కొంటూ మియాపూర్ సర్వే నెంబర్ 101లోని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టగా హెచ్ఎండీఏ అధికారుల ఫిర్యాదుతో నిర్మాణదారులపై అమీన్‌పూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అటు అమీన్‌పూర్ మున్సిపల్ అధికారులు గతంలో జారీచేసిన పర్మిషన్ సైతం క్యాన్సల్ చేశారు. అది పక్కా ప్రభుత్వ స్థలం అని తేలడంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది మియాపూర్ సర్వే నెంబర్ 101లో నిర్మాణం జరిగిన భవనాన్ని కూల్చివేత్తలు చేపట్టారు. హెచ్ఎండీఏ స్థలంలో వెలసిన భవనం కూల్చివేత్త వరకు పోరాటం చేసిన సీపీఎం నాయకుడు చల్లా శోభన్‌ను పలువురు అభినందించారు.

# గవాయ్‌పై దాడికి వ్యతిరేకంగా దళితుల ఆత్మగౌరవ ర్యాలీ

**సైఫాబాద్, నవంబరు 1 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడికి వ్యతిరేకంగా శనివారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వేలాది మంది దళితులు 'దళితుల ఆత్మగౌరవ ర్యాలీ'ని భారీ స్థాయిలో నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆధ్వర ్యంలో జరిగిన ఈ ర్యాలీలో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వేలాది మంది దళితులు గవాయ్ పేస్‌మాస్క్‌ను ధరించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇందిరా పార్కు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం మీదగా బషీర్‌బాగ్‌లోని డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ ప్రసంగిస్తూ గవాయ్‌పై సుప్రీంకోర్టులో ఒక న్యాయవాది చెప్పుతో దాడికి పాల్పడి మూడు వారాలు దాటినప్పటికి అతనిపై కేసు నామోదు చేయకపోవడం, అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. ప్రధాన న్యాయమూర్తి గవాయ్ దళితుడైనందు వల్లనే వివక్షత కొనసాగుతున్నదని, దళితుల అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. నిందుతుడిని అరెస్టు చేసేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మంద కృష్ణమాదిగ హెచ్చరించారు. గవాయ్‌పై దాడి చేసిన వారిని ఒక వర్గం వెనుకేసుకుని వస్తున్నదని చెప్పారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం వల్లనే వారు ఆ స్థాయిలో ఉన్నారన్న విషయాన్ని మరిచిపోరాదన్నారు. గతంలో 52 మంది ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేశారని, ఇందులో ఇద్దరూ మాత్రమే దళితులని, వారిలో ఒకరూ కేరళకు చెందిన బాలకష్ణన్, ప్రస్తుతం గవాయ్ ఉన్నారని, వీరికి ప్రోటోకాల్ అందక పలు అవమానాలకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. గవాయ్‌పై దాడిని అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయని, ప్రధాని నరేంద్రమోదీ కూడా వెంటనే ఖండించారని, ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికి ఎందుకు కేసు పెట్టి అరెస్టు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గేకూడా ఖండించారే కాని కేసు పెట్టమని ఎందుకు అడగలేదని ఆయన ప్రశ్నించారు. అందువల్లనే ఎంఆర్‌పిఎస్ రోడ్డు ఎక్కి కేసుపెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. దళితుల ఓట్లు ద్వారా గద్దెనెక్కిన పాలకులు ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారని, దళితులు ఆత్మగౌరవాన్ని, అస్థిత్వాన్ని కాపాడలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. నిందితుడిని అరెస్టు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు.

సుప్రీంకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా గవాయ్ వచ్చిన తరువాత నాన్ జుడిషియల్ పోస్టులలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్‌లు కల్పించారని మంద కృష్ణమాదిగ కొనియాడారు. ఈ ర్యాలీలో వివిధ జిల్లాల ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గోవింద్‌మాదిగ, మున్నంగి నాగరాజు మాదిగ, వై.కె.విశ్వనాథ్‌మాదిగ, టి.వి.నరసింహారావుమాదిగ, కిషన్‌కుమార్‌మాదిగ, జాన్సన్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే గెలుపునకు నిదర్శనం

-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, నవంబర్ 1, ప్రభాతవార్త :** పదేళ్లు రాష్ట్రాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని దోచుకున్న బీఆర్ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజవకర్గం పరిధిలోని రహమత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ ప్రాంతంలో అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున మైనారిటీయుకులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆరోగ్యనగర్‌లో వ్యవస్థాపన అధ్యక్షురాలు మార్నేని సలస్టీనమ్మను కలసి మంత్రి ఓట్లు అభ్యర్థించారు. దివంగత ఎమ్మెల్యే పి.జనార్ధన్‌రెడ్డి హయాంలో ఎస్పీఆర్ హిల్స్ ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఎన్నికల తర్వాత తానే స్వయంగా ఈ నియోజకవర్గానికి వచ్చి ఇక్కడి సమస్యలను పరిష్కారిస్తానని పేర్కొన్నారు.



ఆరోగ్యనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.

## సత్యదేవుడి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు దృశ్యం.

**రామంతాపూర్, నవంబరు 1 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటి ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఇ.ఎన్.విజయభారతి, ఆలయ అధికారి శంకర్, అభివృద్ది కమిటి సభ్యులు పూస సత్తయ్య, ఎ.జగదీష్‌కుమార్, జి.విజయభాస్కర్, కె.అంబిక, ఎం.బాబు రావు, కె.అశోక్ తదితరుల ఆధ్వర్యంలో కార్తీక మాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతన్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుంచి 7.30 గంటలకు, తిరిగి ఉదయం 11 గంటలకు వ్రతాలు నిర్వహిస్తార ని, భక్తులు గోత్ర నామాలతో రుద్రాభిషేకం చేశారు. కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా ఆలయంలో వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా ఉత్సవాలు అంగరంగ వైభవంగా చేస్తామ ని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు.

### మాజీ మంత్రి హరీష్‌రావుకు రాగిడి లక్ష్మారెడ్డి పరామర్శ



మాజీ మంత్రి హరీష్‌రావును పరామర్శిస్తున్న బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు కలిసి పరామర్శించారు. ఇటీవల హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మృతి చెందారు. దీంతో శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో పార్టీ నేతలు పిట్టల నరేష్ ముదిరాజ్,మాయ ప్రవీణ్, గంధమల్ల బాలరాజు, పొట్ట వినోద్ కుమార్, చౌదబోయిన రాజు ముదిరాజ్ తదితరులు హరీష్‌రావును కలిసి పరామర్శించారు. హరీష్‌రావు కుటుంబానికి దేవుడు మరింత ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

### హబ్సిగూడలో మంచినీటి సమస్య పరిష్కారం : అరుణ్



హబ్సిగూడలో మంచినీటి సమస్యను పరిశీలిస్తున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్ తదితరులు

**ఉప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ వీధినెం.1లో గత కొద్ది రోజులుగా ఉన్న మంచినీటి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కరించినట్లు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తెలిపారు. ఈ మేరకు శనివారం పలువురు పార్టీ నేతలతో కలిసి హబ్సిగూడలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని హబ్సిగూడలో ఎంతో కాలంగా పైప్‌లైన్ ఇబ్బంది ఏర్పడి స్థానికులు అవస్థలు పడుతున్నారని, అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో అధికారులు స్పందించి జలమండలి అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ నేతలు శివరాజ్ మాదిగ, మేడ్చల్ జిల్లా సెక్రటరీ గంగాధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు, జావేద్, ఇందిరమ్మ కమిటి సభ్యులు ధర్మరాజు, సురేశ్, సైదులు,లక్ష్మీనారాయణ, నర్సింగరావు, సాయికుమార్, సాయి,అస్లాం, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

### వేగవంతంగా డివిజన్ అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అరుణా సురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని అనేక కాలనీలను వేగవంతంగా అభివృద్ధి చేస్తున్నామని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ లీవ్స్ విల్లాస్‌లో రూ.58 లక్షల వ్యయంతో వరదనీటి కాలువ పైపులైను, పైపులైను పక్కన సిసి రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో వర్షాకాలంలో ఎదురయ్యే వరదనీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు పనులు ప్రారంభించామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు.అలాగే డ్రైనేజీ, లైటింగ్ వంటి సదుపాయాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజల సహకారంతో నాగోల్ డివిజన్‌ను మరింత అభివృద్ధి చెందేలా చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ సీతారాం రెడ్డి, ట్రెజరర్ దీపక్‌నాయుడు, కాలనీ సభ్యులు హాయ్ శ్రీనివాస్, మోహన్ రెడ్డి, సుదర్శన్‌రావు, శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### తోటకూర బిక్షపతి యాదవ్‌కు నివాళి

**బోడుప్పల్, నవంబరు1 ప్రభాతవార్త :** మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సోదరుడు తోటకూర బిక్షపతి యాదవ్( 70) శుక్రవారం రాత్రి రెండు గంటలకు స్వర్గస్తులైనారు. పలువురు నేతలు మాజీ కేంద్ర మంత్రులు సర్వే సత్యనారాయణ , బిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ ,మాజీ మేయర్ తోటకుర అజమ్ యాదవ్ ,బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి,కొత్త కిషోర్ గౌడ్ , జడిగె రమేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు.తోటకూర బిక్షపతి యాదవ్ బోడుప్పల్ గ్రామ సర్పంచిగా పోటీ చేసి ఓడిపోయారు. తోటకూర భిక్షపతి యాదవ్‌కు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు

## మల్లాపూర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడా కాలనీలో రూ. 14 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ పక్కన ఉన్నటువంటి డ్రైనేజి పైపు లైన్ సమస్య పరిష్కారం కోసం,ఎన్ఎఫ్‌సి నుండి వస్తున్న కలుషిత వ్యర్ధ జలాలు పరిష్కారం కొరకు తగిన చొరవ చూపాలని ఎమ్మెల్యేని కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధించిన రైల్వే మరియు ఎన్ఎఫ్‌సి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, కాలనీ వాసులు వంగేటి సంజీవ రెడ్డి, పెద్ది సంజీవ రెడ్డి, బాల్ రెడ్డి, నరేష్, అంజిరెడ్డి,



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్, నాగరం బాబు, అల్లాడి కృష్ణ యాదవ్, చిన్న దుర్గయ్య, నాగేందర్, దీపక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

**తుర్కయంజాల్ నవంబర్ 1( ప్రభాతవార్త )** తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు పరిధిలో గల రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, గడ్డన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులతో కలిసి ఉచిత కుట్టు మిషన్లు మైనార్టీ వర్గాల మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు అయిన సందర్భంగా తొర్రూరులో రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే చేతులు మీదుగా కుట్టుమిషన్లు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు 200 కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు, మళ్లీ విడతలో కుట్టుమిషన్లు అందని వారికి మళ్లీ కుట్టు మిషన్లు అందజేస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి కుట్టుమిషన్లు వచ్చేలా



చేస్తామని అన్నారు.ఈ యొక్క పథకం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు అవకాశం లభిస్తుంది.ముఖ్యంగా నిరుద్యోగ మహిళలు దీని ద్వారా లబ్ధి పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ రోడ్డు అభివృద్ధి వెంటనే చేపట్టాలి : బిజెపి

**నేరెడ్ మెట్ జవహర్ నగర్, నవంబర్ 1,ప్రభాతవార్త:** జవహర్ నగర్ ఫైరింగ్ రేంజ్ కమాన్ నుండి జీకే ఫ్రైడ్ మీదుగా ఆర్మీ హనుమాన్ ఆలయం వరకు రోడ్డు దయనీయ స్థితి కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ బిజెపి నాయకులు రోడ్డుపైకి దిగారు.మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచనలతో, జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి విషయంలో జిహెచ్ఎంసి అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. రోడ్డులో కొద్దిపాటి భాగం మాత్రమే ఆర్మీ పరిధిలో ఉండగా దానిని సాకుగా చూపిస్తూ అభివృద్ధి పనులను వాయిదా వేస్తున్నారు. ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.వారు తెలిపారు.అదే రోడ్డులో మిషన్ భగీరథ పైపులైన్, చెరువుకు కల్వర్ట్ నిర్మాణం చేసేటప్పుడు ఎటువంటి సమస్య రాలేదు. ప్రజల ప్రయాణానికి మాత్రం ఆర్మీ అడ్డంకులు చెబడం దుర్మార్గం. పన్నులు వసూలు చేస్తూ రోడ్డు పనులను విస్మరించడం సిగ్గుచేటు"



అన్నారు.స్థానిక మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు సమస్య వివరించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి ఉడుత సంతోష్ గుప్తా, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి ముత్యం సుజాత, జిల్లా బిజెపి కార్యదర్శి కుర్ర పుణ్యరాజు, మహేందర్ యాదవ్, ముచ్చర్ల యాదగిరి, మల్లేష్ గౌడ్, కొంపెల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలతో పాటు మైనారిటీ సంక్షేమానికి కెఎల్ఆర్ కృషి : కాంగ్రెస్

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని వర్గాలతో పాటు మైనారిటీల సంక్షేమానికి నియోజకవర్గ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారని భాగ్యనగర్ సొసైటీ పిఏసి ఛైర్మన్ బంగారి బాబు, నాదర్‌గుల్ మాజీ ఎంపిటిసి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కందాడి శ్రీరాంరెడ్డిలు అన్నారు. కెఎల్ఆర్ సహకారంతో నాదర్‌గుల్‌కు సంబంధించిన పలువురు మైనారిటీ మహిళలకు శనివారం వారు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల స్వయం ఉపాధి కోసం కెఎల్ఆర్ కుట్టు మిషన్లను అందజేయడం హర్షణీయమన్నారు. ఈ మేరకు వారు కెఎల్ఆర్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అదనంగా ప్రజలకు సంక్షేమాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పుట్టగళ్ళ జగన్,



పేద ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేస్తున్న కందాడి శ్రీరాంరెడ్డి, బంగారి బాబు

మాజీ వార్డు మెంబర్ యెలకొండ శ్రీధర్‌రెడ్డి, బంగారి అశోక్, అంకంగారి వెంకటేశ్‌గౌడ్, బంగారి మురళి, నర్సింగ్, కందికంటి మల్లేష్, నాగరాజు,అమీర్, ముజీబ్, మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలి : శాస్త్రవేత్త డా.మహేష్ రాజ్

**మలక్ పేట ,నవంబర్ 1, ప్రభాతవార్త :** విద్యార్థులు అంకుటిత దీక్ష, క్రమశిక్షణ, అంకితభావంతో తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆర్సీఐ శాస్త్రవేత్త, ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ మహేష్ రాజ్ పేర్కొన్నారు. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ ఇఎఫ్ ఎక్స్ విసిఇ 2025 జాతీయ స్థాయి పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కళాశాల మెకానికల్ హెచ్ ఓడి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎకో ట్రానిక్స్ (ఇంజనీరింగ్ టుమారో) పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదినం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా 7ఎస్ టెక్నాలజీస్ నిర్వా




విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తున్న కళాశాల నిర్వహకులు

హకులు డాక్టర్ పి. చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు. యువ ఇంజనీర్లు ప్రదర్శించిన పలు అంశాలు అందరిని ఆకట్టుకున్నాయి. విజేతలకు నిర్వాహకులు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, కళాశాల అధ్యాపకులు తదితరులతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

### మాజీ మంత్రి హరీశ్‌రావుకు తీగల పరామర్శ



హరీశ్‌రావును పరామర్శించి ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణరావుకు నివాళులర్పిస్తున్న తీగల కృష్ణారెడ్డి: చిత్రంలో పల్లె పాండుగౌడ్, కుంచ నాగేందర్‌గౌడ్, రామిడి బుచ్చిరెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** పితృ వియోగంలో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే (సిద్దిపేట) తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్ మాజీ మేయర్, హుడా మాజీ ఛైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పరామర్శించారు. హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు గత మంగళవారం కన్ను మూసిన సంగతి తెలిసిందే. అయితే శనివారం తీగల తన స్వంత నియోజకవర్గం మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి నగరంలోని హరీశ్‌రావు నివాసానికి వచ్చి సత్యనారాయణరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన హరీశ్‌రావును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మాజీ సర్పంచ్/మాజీ ఎంపిటిసి పల్లె పాండు గౌడ్, భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం పూర్వ మాజీ డైరెక్టర్ కుంచె నాగేందర్‌గౌడ్, అల్మాస్‌గూడ సీనియర్ నాయకుడు రామిడి బుచ్చిరెడ్డి, మీర్‌పేట్ పెండ్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు పునర్ నిర్మాణానికి రూ.4 కోట్లతో ప్రతిపాదనలు -కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



అధికారులతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్

**హయత్ నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త :** బొమ్మల గుడి నుండి నాగోల్ ఓ ఆర్ఆర్ రేడియల్ రోడ్డు వరకు ద్వసమైన రోడ్డు పునర్ నిర్మాణానికి 4 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించినట్లు మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. ప్రజా రవాణా సౌకర్యం కోసం గతంలో నిర్మించిన పాత రోడ్డు ప్రస్తుతం గుంతలమయగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డుకు ఇరువైపులా దాదాపు 40 వరకు కాలానీలు ఏర్పడ్డాయి. సదరు కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని కలసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఈఈ రమేష్ బాబు, డీఈఈ కనకయ్య శనివారం కార్పొరేటర్, ఆయా కాలనీల ప్రతినిధులతో కలిసి ఆ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. బొమ్మలగుడి నుండి రావినారాయణ రెడ్డి కాలనీ చౌరస్తా వరకు రహదారి విస్తరణ, సుందరీకరణ పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నా యని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



విజయరంగకు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న మహిళలు

**ఎల్.బి.నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని లైన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్ ఛైర్మన్ డాక్టర్ బి.విజయరంగ పేర్కొన్నారు. ఆర్.కే.పురంలో లయన్స్ క్లబ్ సభ్యురాలు సంగీత ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిక్కీస్ ఫ్యాషన్ డిజైనింగ్, ట్రైనింగ్ సెంటర్‌ను లయన్ డాక్టర్ బి.విజయరంగ శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమహిళల ఆర్థిక అభివృద్ధికి స్వయం ఉపాధి ఎంతో కీలకం అన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ వంటి రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి వైపు నడిపించే అవకాశం ఉందని అందుకు సంగీత చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంఉందని, ఆ అనుభవంతో మహిళలకు శిక్షణ ఇవ్వడం గర్వకారణమని తెలిపారు. నిక్కీస్ ఫ్యాషన్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా గృహిణులు, యువతులు తమ ప్రతిభను ఉపయోగించి ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇది మంచి అవకాశం అన్నారు. మరిన్ని మహిళలు, యువతులు ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని సూచించారు.

## ప్రజాప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది : డిప్యూటీ మేయర్



డబల్ బెడ్‌రూం గృహప్రవేశ పూజా కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ మేయర్

**తార్నాక, నవంబర్ 1 ప్రభాతవార్త :** మేడ్చల్ నియోజకవర్గంలోని తూముకుంట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఇళ్లు పొందిన రాజు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ఇళ్లను అందించిందని తెలిపారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లక్షలాది మంది పేద కుటుంబాలకు లబ్ధి కలిగిందని చెప్పారు. అలాగే స్థానికులు పలు చిన్న చిన్న సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె స్పందించి వెంటనే అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులు మాట్లాడుతూ పేదోడి సొంతిల్లు కల నెరవేర్చినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే డిప్యూటీ మేయర్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం -డిసిసిబి ఛైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య



**తుర్కయంజాల్ నవంబర్ 1,ప్రభాతవార్త** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసిందని టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో కోహెడలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేసుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు అండగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాడని దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు కొత్త రామ్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండ్రు స్వప్న, శ్రీనివాస్, బిజెపి తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమిలేటి నరసింహారెడ్డి, బిజెపి సీనియర్ లీడర్ బల్దేవ్ రెడ్డి, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం మరొకరికి ప్రాణదానం : డిసిపి



రక్తదానం చేస్తున్న పోలీసులు

**ఎల్.బి.నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసిన వారం అవుతామని ఎల్బీనగర్ డిసిపి అనురాధ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిపి అనురాధ, ఏసిపి కృష్ణయ్య హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతి యువకులు చట్టం గురించి తెలుసుకోవాలని, నేరాలు అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సైదులు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్‌లో పోలీసుల 2కె రన్



2కె రన్‌ను ప్రారంభించి పరుగులో పాల్గొన్న మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్

**సరూర్‌నగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:** మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశ మొట్టమొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తాదివస్ పేరిట జిల్లెలగూడలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్‌తో పాటు ఎస్ఐలు, సిబ్బంది, యువకులు, బాలురు ఉత్సాహంగా రన్‌లో పాల్గొన్నారు. ఈ రన్ జిల్లెలగూడ చందన చెరువు, ఆర్‌సిఐ రోడ్డు గుండా మీర్‌పేట్ మంత్రాల చెరువు కట్ట వరకు సాగింది.